## మాజీ మంత్రి శత్రుచర్లను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన.



**గుమ్మలక్ష్మీపురం జులై 17.పెన్ పవర్.** చిన్నమెరంగి లోమాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజును గురువారం నాడు తమ ఇంటి వద్ద బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన మర్యాదపూర్వకంగా కలిశారు. విజయరామరాజు ను బేబీ నాయడు కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు


# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# పేద ,బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న
# గృహ నిర్మాణాల ప్రగతి వేగవంతం చెయ్యాలి



● జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, జులై 17** :జిల్లాలో పేద ,బలహీనవర్గాల కోసం నిర్మిస్తున్న గృహ నిర్మాణాల ప్రగతి వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ హౌసింగ్ అధికా రులను ఆదేశించారు .గురువారం ఆయన రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చేపడుతున్న పేదల గృహాల స్టేజ్ కన్వర్షన్ ,మౌలిక సదుపాయాల కల్పన ,గృహ నిర్మాణాల ప్రగతిపై కలెక్టరేట్ మీటింగ్ హాలులో హౌసింగ్,గ్రామీణ నీటిస రఫరా జి.వి.యం.సి, విద్యుత్ ,పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష చేసారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామ సచివాలయాలలో రాబోయే వారం లో గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ఈ గ్రామ సభలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఏమినిటీస్ సెక్రటరీ, హౌసింగ్ ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు హాజరు కావాలన్నారు. ఇంకా ఇళ్ల నిర్మాణం ప్రారంభించనీ వారికి ఇళ్లు నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించాలని, ఇళ్ల నిర్మా ణం చేపట్టకపోతే ఇచ్చిన ఇళ్ల పట్టా లతో పాటు మంజూరైన ఇళ్లు రద్దు చేయడం జరుగుతుం దనే సందేశం లబ్ధి దారులకు చేరాలన్నారు. సభజరిగిన ఒక వారంలో ఇంటి నిర్మాణాలకి లబ్ధిదారులు ముందుకు రాకపోతే నోటిసులు జారీ చేసి ఇళ్లు రద్దు చేయాలన్నారు. లేఅవుట్ లలో గృహ నిర్మాణాలు పూర్తి అయిన చోట విద్యుత్ ,త్రాగునీరు వంటి మౌలిక వనరులు కల్పించాలన్నారు .నిర్మాణం పూర్తి అయ్యే దశలో ఉన్న లే అవుట్ లలో మౌలిక సదు పాయాల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నా రు. రాబోయే ఒక సంవత్సరం లో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ లేఅవుట్ లలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పేదల గృహ నిర్మాణంలో అధికారులు నాణ్యతపై దృష్టి పెట్టాలని, నాణ్యత విషయం లో రాజీ పడవద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే గృహ నిర్మాణ శాఖ అధికారులే బాధ్యత వహించ వలసి ఉంటుందని అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశములో కలెక్టర్ నియోజక వర్గాలు, మండలాల వారిగా లే అవుట్ ల పై కలెక్టరు సమీక్ష చేశారు. గృహ నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలు అడిగితెలుసుకున్నారు.

ఈ సమావేశములో హౌసింగ్ పి.డి సత్తిబాబు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ ఇ కృష్ణా రెడ్డి ,ఎపిఈపిడిసిఎల్ యస్.ఇ శ్యామ్ బాబు, జి వి యం సి .ఎస్. ఇ .రవి, హౌసింగ్ ఇ ఇ లు, డి ఇ లు పాల్గొన్నారు.

## రోడ్డు అక్రమాల ప్రక్రియ ఇంతటితో సెలవా
# కొనసాగింపు ఉందా

### దుకాణదారులు తీవ్ర అయోమయం భయాందోళన



**చింతపల్లి పెన్ పవర్ జూలై 17:-** చింతపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాల తొలగింపు ప్రక్రియ నిలిచిపోయిందా, లేక కొనసాగింపు ఉందా, ఎనిమిది వారాల క్రితం కోర్టు ఆదేశాలతో అధికారులు చేపట్టిన చర్యలపై ఇప్పుడు నిశ్శబ్దం నెలకొనడంతో స్థానిక వ్యాపారులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు, కొంతమంది దుకాణదారులు షాపు ముందు ఉన్న పైకప్పు తీసివేయడంతో వర్షం రావడంతో దుకాణంలో ఉన్న సామాను మొత్తం తడిసిపోతుందని గగ్గోలు పెడుతున్నారు, రోడ్డు ఇన్ని అడుగులు తీయాలనేది సరైన విధానం రెవెన్యూ డిపార్ట్మెంట్ వారు సరిగా చెప్పకపోవడం, ఒక దగ్గర పది అడుగులు, మరో దగ్గర 20 అడుగులు చెప్పడంతో దుకాణదారులు తీవ్ర గందరగోళంలో ఉన్నారు హనుమాన్ జంక్షన్ నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు గతంలో రహదారి విస్తరణ సందర్భంగా చిన్నచిన్న దుకాణాలను తొలగించారు. జేసిబి సాయంతో జరిగిన ఈ ప్రక్రియలో పలువురు వ్యాపారులు తమ జీవనాధారాన్ని కోల్పోయారు. విస్తరణ అనంతరం డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన అధికారులు, ఇప్పుడే మళ్లీ కోర్టు ఆదేశాలను అమలు చేస్తున్నామంటూ డ్రైనేజీకి అవతల భాగంలో దుకాణాలు వేసుకున్న వారిని లక్ష్యంగా చేసుకుని నోటీసులు జారీ చేశారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తొలగింపు కోసం మార్కింగ్ వేసిన అధికారులు, ఎనిమిది వారాల గడువు ఇచ్చి స్వచ్ఛందంగా దుకాణాలను తొలగించాలంటూ హెచ్చరికలు జారీ చేసినా ఇప్పటివరకు ఏ చర్యలు చేపట్టలేదు. దీంతో కొందరు వ్యాపారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలు ఖాళీ చేయగా, మరికొందరు మాత్రం మొండికేస్తున్నారు. ఇదిలా ఉండగా, అధికారుల విధానంపై .గత అనుభవాలే గుర్తుకొచ్చి భయాందోళనలతో ఉన్నారని చెబుతున్నారు. అలాగే రెవెన్యూ శాఖలో ఎవరికి ముడుపులు అందాయేమో లేకపోతే కోర్టు ఆదేశాలు అలాంటి నిర్లక్ష్యం చేస్తున్నారంటూ అంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా అధికారులు మరలా చర్యలు చేపడతారా. లేదా ఈ వ్యవహారంపై మౌనం కొనసాగిస్తారా అన్నది ప్రస్తుతం చింతపల్లిలో హాట్ టాపిక్‌గా మారింది.

## 13 వ వార్డులో వైయస్సార్సీపి విస్తృతస్థాయి సమావేశం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జులై17**:తూర్పు నియోజకవర్గం 13 వ వార్డు ఆరిలోవలో,వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట్ అధ్యక్షతన గురువారం వైయస్సార్సీపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది.

ఈయొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు. పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించిఆయనమాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్నప్పటికీ టిడిపి మేనిఫెస్టోలో చెప్పిన హామీలను విస్మరించి,ప్రజలను మోసం చేశారని,ఎన్నికల ముందు గడప గడపకు వెళ్ళి,ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాలు వివరించడం జరిగిందని సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ ఎన్నికల హామీలను ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం ప్రజలను మోసం చేసినట్టేనని, అన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసపూరిత హామీలు చేసిన మోసం ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలనే ఉద్దేశంతో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే నినాదంతో ప్రతి గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ అల్లంపల్లి రాజబాబు. పార్టీ సీనియర్ నాయకులు గుడపాటి విక్టర్ వానపల్లి ఈశ్వరరావు. శిరీష సత్యాల సాగరిక. ప్రసంగివాసు. బేత దుర్గారావు. బేగం. వనుము వరలక్ష్మి. సుబ్బారావు వెంకటరెడ్డి. శ్రీనివాస్ పోలారావు. అప్పలనాయుడు బంగార్రాజు గోవింద్,సన్యాసి నాయుడు పర్వీన్ బేగం తదితరులు పాల్గొన్నారు

## ఆటోలో గంజాయి రవాణా ఏడుగురు నిందితులు అరెస్టు





● గంజాయి వ్యాపారాల ఆస్తులను ఫ్రీజ్ చేస్తామని హెచ్చరించిన

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం,జులై. 17** :విజయనగరం పట్టణం ట్యాంకు బండ్ రోడ్డులో ఎలసి బిల్డింగ్ సమీపంలో 1వ పట్టణ పోలీసు లు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎపి 39 ఎంయు 6259 నెంబరు గల ఆటోలో ఒడిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ మీదుగా ఢిల్లీకి తరలించేదుకు తీసుకువస్తున్న 46కిలోల గం జాయిని స్వాధీనం చేసుకుని, 7గురు నింది తులను అరెస్టు చేసినట్లు, పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందుతుల కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయం లో జూలై 17న నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ వకుల్ జింద ల్,మాట్లాడుతూ – జూలై 17న విజయనగరం 1వ పట్టణ పోలీసులకు పట్టణంలో గల ట్యాంకు బండ్ రోడ్డులో ఎల్ఐసి ఆఫీసు సమీపంలో ఒక ఆటోలో గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు 1వ పట్టణ పోలీసులు ట్యాంకుబండ్ రోడ్డులో ఎపి 39 ఎము 6259 నెంబరు గల ఆటోను తనిఖీ చేయగా సదరు ఆటోలో బ్యాగుల్లో 46 కేజీలు గంజాయి పేకట్లు ఉన్నట్లు గుర్తించి, గంజాయిని తరలిస్తున్న ఏడుగురు వక్తులను (ఎ-1) ఎఎస్ ఆర్ జిల్లా దుంబ్రిగూడ మండలం, పదాల్పుట్ గ్రామానికి చెందిన చందక శ్రీను (28సం.లు) (ఎ-2) ఎఎస్ఆర్ జిల్లా, హుకుంపేట మండలం, సిమిలిగూడ రంగశీల పంచాయితీకి చెందిన చొంపి దివాకర్ (22సం.లు) (ఎ-3) ఎఎస్ఆర్ జిల్లా, హుకుంపేట మండలం, సిమిలిగూడ రంగశీల పంచాయితీకి చెందిన చొంపి కళ్యాణ్, (24 సం.లు) (ఎ-4) ఎఎస్ఆర్ జిల్లా దుంబ్రి గూడ మండలం, కొర్రా గ్రామానికి చెందిన తంగుళ కిరణ్ కుమార్ (21 సం.లు) (ఎ-5) ఎఎస్ఆర్ జిల్లా, హుకుంపేట మండలం, సిమిలిగూడ రంగశీల పంచాయితీకి చెందిన చొంపి సన్యాసిరావు (20 సం.లు) (ఎ-6) కాకినాడ జిల్లా శంఖవరం మండలం, గౌరంపేట గ్రామానికి చెందిన పిల్లా శివ (24సం.లు) (ఎ-7) కాకినాడ జిల్లా పరమలయ్యపేట గ్రామానికి చెందిన పిల్లా కమాలాకర్ (22సం.లు) అనే ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, ఆటోలో తీసుకువెళ్తున్న 46కిలోల గంజాయి, ఆటో, ఒక పల్సర్ బైక్ ను, 5 సెల్ ఫోన్లు, 8 వేలు నగదును సీజ్ చేసారన్నారు. పట్టుబడిన నిందితులను విచారణ చేయగా పెదబయలకు చెందిన చందక శ్రీను గంజాయిని ఆటోలో విజయనగరంకు తీసుకువచ్చి అక్కడ నుండి కాకినాడకు చెందిన (ఎ-6) (ఎ-7) ద్వారా హైదరాబాద్కు తరలించేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకున్నట్లు వారికి ముందు పైలట్గా నిందితుడు (ఎ-1) చందక శ్రీను అనే వ్యక్తి వెళ్ళినట్లు, సదరు వ్యక్తి తమను గంజాయిని తరలించేందుకు ఒప్పందం కుదిర్చినట్లు, అందుకు ఒక్కొక్కరికి రూ.3వేలు ఇచ్చినట్లుగా వెల్లడించారన్నారు. పరారైనన నిందితుడు ఎఎస్ఆర్ జిల్లా పెదబయలుకు చెందిన రాంబాబును అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. గంజాయి అక్రమ రవాణను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కారకులైన వారిని కేసుల్లో నిందితులుగా చేర్చుతున్నామన్నారు. గంజాయి వ్యాపారంతో ఆస్తులను అక్రమంగా కూడబెడితే వారి ఆస్తులను ఫ్రీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ తరహా నేరాల్లో అక్రమంగా ఆస్తులు కూడబెట్టిన ముగ్గురు నిందితులకు చెందిన సుమారు రూ.5 కోట్ల విలువైన ఆస్తులను ఇప్పటికే ఫ్రీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

ఈ కేసులో క్రియాశీలకం గా పని చేసిన విజయ నగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, విజయనగ రం 1వ పట్టణ ఇన్స్పెక్టరు ఆర్.వి.ఆర్.కె చౌదరి, ఎస్ఐలు బి.సురేంద్ర నాయుడు, డి.రామ్ గణేష్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## సిహెచ్సిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వినతి

● వైద్య సిబ్బంది కొరతతో రోగుల అవస్థలు.

● ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తామన్న జిల్లా వైద్యశాఖ అధికారి.

● ఆదివాసి మహిళా సంఘం అధ్యక్షురాలు ఎస్ ఈశ్వరి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 17.** మండలంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గత కొన్ని ఏళ్లుగా ఖాళీగా ఉన్న వైద్యాధికారులు, సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ముంచంగిపుట్టు మండలం ఆదివాసీ మహిళ సంఘం అధ్యక్షురాలు ఎస్. ఈశ్వరి అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారి టి విశ్వేశ్వర నాయుడును విజ్ఞప్తి చేశారు. గురువారం ముంచంగిపుట్టు సి హెచ్సీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టి.విశ్వేశ్వరరావు నాయుడు ఆకస్మిక పర్యటన తెలుసుకున్న ఆమె వైద్యాధికారితో కలిసి వర్షాకాలంలో వ్యాధులు ప్రభలే నేపథ్యంలో సిహెచ్ లో పూర్తిస్థాయిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి రోజూ ఇన్ పేసెంట్లు, ఔట్ పేసెంట్లు వందల మంది రకరాకల జబ్బులతో వస్తున్నారని, వైద్య అధికాలు సిబ్బంది ఒక్కరు లేదా ఇద్దరు ఉండడంతో గంటల తరబడి రోగులు నిరీక్షించవలసిన పరిస్థతీ ఉంటుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం.



**గుమ్మలక్ష్మీపురం జూలై 17.పెన్ పవర్.** మండలంలో గల మండల పరిషత్ కార్యాలయంలోసన్మాన కార్యక్రమం జరిగింది. ఐదున్నర సంవత్సరాలు సుదీర్ఘ కాలం పాటు గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సేవలందించి ఇటీవల జరిగిన సాధారణ బదిలీలు తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలానికి బదిలీ అయిన సాల్మన్ రాజుకు ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బందితో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

వారితో పాటు బదిలీపై వివిధ మండలాలకి వెళ్లినటువంటి 5 పంచాయతీ కార్యదర్శులకు కూడా ఈరోజు మండల పరిషత్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగిందని ఎంపీడీఓ కార్యాలయం సిబంది అన్నారు. ఈ కార్యక్రమా ఎంపీడీఓ శ్రీ విక్రమరావు. అన్ని పంచాయతీ సెక్రెటర్లు తదితరులు పాలుగోన్నారు.

# మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన జాగరపు శ్రీను , వందే భారత్ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ బ్లడ్ మాన్ వినోద్ బాలు.




**గాజువాక :పెన్ పవర్, జూలై 17:**సమతా నగర్, దల్లివానిపాలెం జంక్షన్ వద్ద బ్లడ్ క్యాంప్ పోస్టర్ని ఆవిష్కరించారు . ఆగస్ట్01 వ తేదీన నిర్వహించనున్న 35వ మెగా రక్తదాన శిబిరం మహాత్మా మదర్ థెరీసా ట్రస్ట్ అధ్యక్షుడు జాగరపు శ్రీను , వందే భారత్ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ బ్లడ్ మాన్ వినోద్ బాలు రక్తదాన శిబిరం గోడ పత్రికను ను ఆవిష్కరించారు.

ట్రస్ట్ అధ్యక్షుడు జాగారపు శ్రీను మాట్లాడుతూ మహాత్మా %డ% మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్లి ద్వారా 34 రక్త దాన శిబిరాలు నిర్వహించి 18.000మందికి పైగా పేషెంట్ లకు రక్తాన్ని నా మిత్రుడు వినోద్ బాలు సహకారంతో అందించడం జరిగింది. ఎంతో మంది గర్భిణి స్త్రీ లు, కాన్సర్ పేషెంట్ లు , డయాలసిస్ పేషెంట్ లు, తలసీమియా పేషెంట్ లు రక్తం అందక చాలా ఇబ్బంది పడుతున్నారు. రక్తం అవసరం అనగానే బయట వాళ్ళని సంప్రదిస్తున్నామే తప్ప మనం ఇవ్వాలి లేదా మన కుటుంబం లో రక్తదాత కోసం ప్రయత్నం చెయ్యాలి అన్న ఆలోచన కలగకపోతే ఈ క్లిష్ట పరిస్థితి లో బ్లడ్ దొరకడం చాలా కష్టం. రక్తం తయారు చేయబడదు. ఒక మనిషి ఇంకో మనిషికి ఇస్తేనే ఈ వ్యవస్థ ముందుకు వెళ్తుంది . అందుకే ఇలాంటి విభిన్నమైన పరిస్థితిలో కూడా సమాజానికి సేవ చెయ్యాలన్న దృక్పథంతో , రక్తం అందకుండా ఎవరు ఇబ్బంది పడకూడదు అన్న సంకల్ప%శీ%తో బ్లడ్ క్యాంప్ ఆవిష్కరించడం జరుగుతుంది కావున మిత్రులు శ్రేయోభిలాషులు వచ్చి ఈ కార్యక్రమంకి మీ అందరి సహాయ సహకారాలు చేయవలసిందిగా కోరుతున్న .ఈ కార్యక్రమంలో సుధమల్ల పవన్, బాస ప్రసాద్, పల్లం గిరి, గంధం సాయి, శ్రీరామ్, విషం అజయ్, సుధమల్ల శ్రీను, ప్రవీణ్, రవీంద్ర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేక నిరసన.



**అరకులోయ పెన్ పవర్ 18:**విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండల నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. మండలంలోని మాదల గ్రామపంచాయతీ దాబుగుడ,రక్తకండి, గ్రామాలలో సిపిఎం పార్టీ గిరిజన లబ్ధిదారులు ప్లే కార్డులను పట్టుకొని నిరసన వ్యక్తతం చేశారు. సిపిఎం పార్టీ మండల నాయకులు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటికి వినియోగించాలని ఒత్తిడి చేస్తూ ఆదేశాలు జారీ చేయడం తగ్గదన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల గిరిజన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతున్న దృష్ట్యా సీపీఎం పార్టీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తుందని పాత్రికేయులకు గురువారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అన్నివేల సహకాలంలో అందుబాటులో ఉండేందుకుగాను ప్రస్తుత విద్యుత్ మీటర్లను కొనసాగించాల్సిన అవసరం ఉందన్ని ప్రభుత్వానికి హెచ్చరించారు. గిరిజన విద్యుత్ లబ్ధిదారులకు డిమాండ్ పరిగణాలకు తీసుకోకుండా స్మార్ట్ మీటర్లను బిగించాలని ఒత్తిడి చేస్తే భవిష్యత్ లో ఉద్యమిస్తామని సీపీఎం మండల నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి , గ్రామస్తులు బాలరాజు, సంతోష్, అప్పన్న, మోహన్, మహేష్, శివ, సీతమ్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమీషన్ కమిషన్ ఆదేశాలు పాటించని అధికారుల పై

- అట్రాసిటీ చట్టం సెక్షన్ 4 కింద కేసులు పెట్టాలని
- తెనాలి, మల్లం ఘటనల్లో పోలీసులే బాధ్యులు
- కేసుల పెట్టండిని కోరిన విదసం




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూలై 17 :**ఎస్సీ కమీషన్ ఆదేశాలను పాటించని అధికారు లపై అట్రాసిటీ చట్టం సెక్షన్ 4 కింద కేసులు పెట్టాలని తెనాలి, మల్లం , విశాఖ జైలు డెత్ ఘటనల్లో దోషులను కాపాడుతూ కమీషన్ ఉత్తర్వులను లెక్కచేయని ఉన్నతాధికారుల పై కూడా చర్యలు తీసుకోవాలని విదసం ఐక్య వేదిక జాతీయ ఎస్సి కమిషన్ సభ్యుడు వడ్డేప ల్లి రామచంద్ర కు పిర్యాదు చేసింది. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర ను హెచ్ పి సి ఎల్ గెస్ట్ హౌస్ లో కలిసిన విదసం నేతలు పలు సమ స్యలు పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు అనంతరం ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు పత్రికల వారి తో మాట్లాడుతూ తెనాలి లో దళిత యువకులను నడి రోడ్డు మీద కొట్టిన ఘటన లో పోలీసుల పై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు .. మల్లం లో సాంఘీక బహిష్క రణ జరిగితే కనీసం కేసు కూడా నమోదు చేయలేదని, గత ఏడావిశాఖ సెంట్రల్ జైల్లో జరిగిన గౌరీ శంకర్ కాస్టోఫియల్ డెత్ లో బాధ్యులపై నేటికి చర్యలు తీసుకోలేదని దీనిపై కమిషన్ ఇచ్చిన బాదితుల పిర్యాదులపై కమిష న్ ఇచ్చే ఆదేశాలు ఉల్లంఘిస్తే అధికా రులను సమన్ చేసే అధికారం కమిషన్ కు ఉందన్న విషయం అధికారులు గుర్తు పెట్టుకోవాలని అన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారంటీ అంటున్న వైసీపీ శ్రేణులు.





- కూటమికి ఓటేసినోళ్లే
- వైసీపీకి వస్తామంటున్నారు

**హుకుంపేట పెన్ పవర్ జూలై 17.**
బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం
నాడు కూటమికి ఓటేసిన వారే నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తామంటున్నారని ఈ పరిస్థితులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం పేర్కొన్నారు. హుకుంపేట లోని బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నాయకులు చెబుతున్న దానికి వాస్తవంగా అమలవుతున్న వాటికి పొంతన లేదన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సామాజిక పెన్షన్లను విరివిగా ఇచ్చామని కానీ ఈరోజు తమకు అందట్లేదు అంటే తమకు అందట్లేదని అనేకమంది తనకు చెబుతున్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఇస్తానన్న ప్రభుత్వం ఈరోజు పూర్తిస్థాయిలో ఎవరికి పూర్తిస్థాయిలో. అందడం లేదన్నారు. కూటమి నేతలు ఎన్నికల్లో హామీలపై కోటలు కట్టారని ఈరోజు ఆ కోటలు కూలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై వారిని చైతన్యపరిచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోరాడాల్సి ఉందన్నారు. గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించాలని సూచించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ పథకాలు ఇచ్చాం ఎంతవరకు లబ్ధి చేకూరింది ఈ ప్రభుత్వంలో ఏ పథకాలు ఇస్తున్నారు వారికి ఎంతవరకు లబ్ధి చేకూరుతుంది అనే విషయాలపై పూర్తిస్థాయి అవగాహనను ప్రజలకు కల్పించాలన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమ్మఒడి వచ్చింది. రైతు భరోసా వచ్చింది. వైయస్సార్ పెన్షన్ సంక్షేమ పథకం. వచ్చింది అని ప్రతి ఒక్కరూ చెప్పేవారు కానీ ఈ రోజు ఏ పథకం వచ్చిందంటే చెప్పలేని పరిస్థితి ప్రజలలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో.వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిరి రవిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండేరు సత్యం మండల అధ్యక్షులు పాంగి అనిల్ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు కాకరి బొంజుబాబు ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు కొర్ర నాగరాజు స్థానిక సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ మండల ఉపాధ్యక్షులు కాకరి వెంకటరావు మాజీ జడ్పీటీసీ కొర్ర కాసులమ్మ మాజీ ఎంపీటీసీ బాకూరుసదాశివ రాజు మరియు వివిధ పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బృహత్ ప్రణాళిక - 2041 పై సలహాలు, సూచనల స్వీకరణ విశేష స్పందన






- రెండవ రోజూ భారీగా వచ్చిన వినతులు
- వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జులై 17 :**పలు సూచనలు చేసిన ప్రజా ప్రతినిధులు వి. ఎం.ఆర్.డి.ఎ రూపొందించిన బృహత్ ప్రణాళి క - 2041 పై సలహాలు, సూచనల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. వరుసగా రెండో రోజు జరిగిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున నగర వాసులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని మాస్టర్ ప్లాన్ పై పలు సూచనలు చేసి, వినతులు సమర్పించారు. వి ఎం ఆర్ డి ఎ కార్యాలయం లోని 3 వ అంతస్తు సమావేశ మందిరం లో జరిగిన కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్., స్వయంగా పాల్గొని మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలను స్వీకరించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు , నెల్లిమర్ల ఎమ్మెల్యే శ్రీమతి లోకం నాగమాధవి , మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్ లతో పాటు పలువురు నగర ప్రజలు, తమ పరిధిలోని మాస్టర్ ప్లాన్ పై పలు సూచనలు, సలహాలు సమర్పించారు. ఎమ్మెల్యేలు గణబాబు, వెలగ పూడి రామకృష్ణ బాబు ఇచ్చిన వినతులు

రెవెన్యూ నాన్ గెజిటెడ్ ఎంప్లాయీస్ కో ఆఫ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు మధురవాడ గ్రామం ఎస్ నం 2968,11,13, 383/2 %డ% 383/2 గుండా ప్రతిపాదిత 100 అడుగుల వెడల్పు రహదారి అవసరం లేదని 80 అడు గుల వెడల్పు రహదారిగానే ఉంచాలని విజ్ఞప్తిని ఇవ్వడం జరిగింది.విశాఖపట్నం కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు డైమండ్ పార్క్ దరి %ూ చీశీ% 653 నుంచి 683 సొసైటీకి చెందిన స్థలాన్ని ప్రతిపాదిత గ్రీన్ బెల్ట్ ఏరియా నుండి మినహాయింపు ఇవ్వమని గంభీరం గ్రామ పంచాయతీ %ూ.చీశం% 71- 78, 81,82 , 111- 139 వరకు గల భూములను %జుఎశీ% సెన్సిటివ్ జోన్ నుంచి మిక్సర్ ల్యాండ్ యూజ్ కు మా ర్పు చేయాలని వినతి ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖపట్నం చాప్టర్ ఉపాధ్యక్షు లు ప్రతిపాదిత బృహత్ ప్రణాళిక రహదారు లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాల ని, తగినన్ని పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పర్యావరణ సంబంధిత స్థలాలను పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని, వీఎంఆర్డీఏ అనుమతించిన లేఅవుట్ల నుంచి బృహత్ ప్రణాళిక రహదారులను ప్రతిపాదించ రాదని, వీధి వ్యాపారస్తులను క్రమబద్ధీకరించాలని సూచిస్తూ ఆశీలు మెట్ట మెట్ట నుండి మద్దిల పాలెం వరకు ప్రస్తుతమున్న 30 మీ రహదారినే కొనసాగించాలని ప్రతిపాదిత 45 మీ రహదారి వల్ల శత శాతం వ్యాపారాలు దెబ్బ తినడం జరుగుతుందని దానివల్ల తమ యొక్క జీవనో పాధి దెబ్బ తింటుందని స్థానిక ప్రజలు, వ్యాపా రస్తులు విజ్ఞాపన పత్రం అందజేశారు.

భీమిలి చిన్నబజార్ టీఎస్ నం 130, 131, 132 నందు ప్రతిపాదించిన రహదారి వల్ల తమ యొ క్క గృహములన్నీ కోల్పోతామని అందువల్ల దానిని తొలగించాలని గ్రామస్తుల అభ్యర్థన

భోగాపురం వెస్ట్ స్ నం 29, డెంకాడ మండలం సింగవరం గ్రామ స్ నం 87 లలో ప్రతిపాదించిన 24 మీ రహదారులు వాటర్ బాడీస్ నందు ఉండుటవల్ల వాటిని తొలగించాలని కోరుతూ స్థానికుల నుంచి విజ్ఞప్తి ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మరియు విజయనగం జిల్లాల్లోని సుమా రు 84 మస్యకార గ్రామాల్లో నివసించే ప్రజల ఉపాధి అవకాశాల కొరకు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను బృహత్ ప్రణాళికను పొందుపర్చా లని ఫిషర్ మ్యాన్ యూత్ వెల్ఫేర్ అసోసియే షన్ కార్యదర్శి వారి సూచన ఇసుకతోట నుంచి శివాజీపార్క్, బీచ్ రోడ్ వరకు రహదారి విస్తరణ విరమించాలని.వెంకోజి పాలెం నుంచి సీతమ్మ ధార వరకు రహదారి విస్తరణ చేయకుండా, యధాతథస్థితి లో ఉంచాలని.అనకాపల్లి నుంచి గాజువాక, ఎన్ ఏ డి, మద్దిలపాలెం , మధుర వాడ మీదుగా ఆనందపురం వరకు రహదారి ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా 60 మీటర్ల మేర విస్తరణ చేయాలి మాస్టర్ ప్లాన్ లో ఎక్కడా పార్కులు, పచ్చదనం, లంగ్ స్పేస్ లు స్థలాలు కేటాయించలేదని, వీటిపై ఆలోచన చేయాలని సూచించారు.పొర్లపాలెం పరిధి సర్వే నెంబర్ 63,64,65,66,67,68 ప్రాంతాలు పారిశ్రామిక జోన్ గా కాకుండా రెసిడెన్షియల్ జోన్ గా పరిగణించాలని సూచించారు నెల్లిమర్ల శాసన సభ్యురాలు లోకం మాధవి తమ నియోజకవ ర్గం లో భోగాపురం -బీసుబ్బన్నపేట, భోగాపురం - కొంగవానిపాలెం - ముక్కాము, భోగాపురం - బైరెడ్డిపాలెం, డెంకాడ - సింగవరం, డెంకాడ - నాతవలస తదితర ప్రాంతాల్లోని రహదారులకు అవసరమైన మార్పులను చేయాలని సూచిం చారు. సి ఆర్ ఈ డి ఐ ఏ వారు విశాఖపట్నం బీచ్ రోడ్డు విస్తరించాలని, ఎండాడ గ్రామం రాజీవ్ నగర్ నుంచి ఎన్ హెచ్ - 16 వరకు గల రహదారిని విస్తరించాలని , అదేవిధంగా సాగర్ నగర్ నుంచి గీతం కాలేజ్ రహదారిని కూడా విస్తరించాలని కోరుతూ విజ్ఞప్తిని అందజేశారు.

మధురవాడ 126/4 లోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అడ్డుగా నిర్మించిన కాంపౌండ్ వాల్ వలన సమీప ఆర్టీసీ కాలనీ, ఐ.టీ జంక్షన్, ఇండియా బుల్స్ తదితర ప్రాంతాలకు రాకపోక లు కష్టసాధ్యంగా ఉన్నందువలన వాటిని తొల గించి బృహత్ ప్రణాళిక రహదారి నిర్మాణం చేపట్టాలని మధురవాడ 7వ వార్డు మానం ఆంజనేయులు నగర్ రెసిడెంట్స్ సేవా సంఘం విజ్ఞాపన చేపలుప్పడ, కాపులుప్పడ భీమిలి మండలం ఎస్ నెంబర్ 301, 302 %డ% 284 లలో ఉన్న భూములను మరీ ముఖ్యంగా పర్యాటక ప్రాముఖ్యత కలిగి ఉన్న భూములను బీచ్ రోడ్డు విస్తరణ సందర్భంగా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని మునగపాక మండలంలో ఉన్న నీటి ప్రవాహ గెడ్డలు, పిల్ల కాలువలు, పంటకా లువలు, గొర్జులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో బృహత్ ప్రణాళిక సందర్భముగా నష్ట వాటిల్ల కుండా చర్యలు 3కోరుతూ గ్రామస్తుల విజ్ఞాపన

ఎలమంచిలి నియోజకవర్గంలోని మునగపాక, నాగులపల్లి గ్రామాల్లోని వ్యవసాయ భూముల ను నివాసయోగ్య అవసరాలకు అనుగుణంగా మార్పు చేయాలని కోరుతూ మాజీ ఎం ఎల్ సి బుద్దా నాగ జగదీష్ సూచించారు రెండు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తం 70 వరకు వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లా డుతూ మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనల కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వచ్చింది అని అన్నారు. గత పాలకులు వారి స్వార్థానికి మాస్టర్ ప్లాన్ ను వాడుకున్నా రని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పారదర్శకత మాస్టర్ ప్లాన్ తీసుకు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని, దానికి అనుగుణంగా ప్రస్తుతం సలహాలు, సూచనలు స్వీకరణ చేప ట్టామని, మధ్య తరగతి వర్గాలకు ఇబ్బందులు లేకుండా మాస్టర్ ప్లాన్ పై శ్వేత పత్రం విడుదల చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం హయంలో జరిపిన అవకతవకలను కూడా ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు.

# కేజీహెచ్‌లో ఆధునిక యురాలజీ పరికరాల ప్రారంభం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 17 :**విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ )లో నూతనంగా సమకూర్చిన అత్యాధునిక యురా లజీ పరికరాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెం ట్ డాక్టర్ ఐ.వాణి , ఆంధ్ర మెడికల్ కాలేజ్ (ఏఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎస్ఎం సంధ్యా దేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రభు త్వం మంజూరు చేసిన 4కే లాపరొస్కోపీ సిస్టమ్స్, థ్యూలియం మరియు హెూల్మియం లేజర్లు, యూరోడైనమిక్స్ యంత్రాలు ఇకపై కేజీహెచ్ యురాలజీ విభాగంలో అందుబా టులో ఉండనున్నాయి.ఈ ప్రారంభోత్సవంలో యురాలజీ విభాగాధిపతి డాక్టర్ ఐ.చంద్రశేఖర్, ఇతర యురాలజీ వైద్యులు, అనస్తీషియా శాఖ సిబ్బంది, నర్సింగ్ మరియు ఇతర సహాయక సిబ్బంది పాల్గొన్నారు.ఈ అత్యాధునిక పరిక రాల ద్వారా మూత్రపిండ రాళ్లు, ప్రోస్టేట్, స్ట్రిక్చర్, మూత్రపిండ మార్పిడి మరియు ఇతర శస్త్రచికిత్సలు తక్కువ సమయంలో, తక్కువ కాలం ఆసుపత్రిలో ఉండే విధంగా విజయవం తంగా నిర్వహించవచ్చు. దీని ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.
ఈ ఉచిత సేవలును ప్రజలు వినియోగించు కోవాలని అని ఆసుపత్రి సిబ్బంది కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి అన్న సమారాధన

- భారీగా తరలివచ్చిన భక్తులు అన్న సమారాధనలో పాల్గొన్న కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 17:** జీవీఎంసీ 13వ వార్డు శివాజీ నగర్ లో వెలసిన ఉన్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహెూత్సవలో భాగంగా మారువారం సందర్భంగా సుమారు మూడు వేల మంది అన్నసమారాధన లో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని వార్డ్ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆలయ గౌరవ అధ్యక్షులు పిల్లి వీర్రాజు చేతుల మీదుగా ప్రారంభించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు.అమృతరావు, సత్యనారాయణ,గణేష్, మధు.అశోక్,శివాజీ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ విద్యార్థులతో మాటా మంతి





● నవోదయ విద్యాలయను సందర్శించిన జిల్లా కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జులై 17 :** జవహర్ నవోదయ విద్యాలయను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం ఉదయం సందర్శించారు. విద్యాలయ మేనేజ్ మెం ట్ కమిటీ మీటింగ్ కు అధ్యక్షత వహించి, విద్యాలయ పనితీరును, ఫలితాలను, గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను సమీక్షించారు. విద్యాలయ ప్రిన్సిపాల్ డా.వై.ఎస్.ఎస్. చంద్రశేఖర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాలయలో జరుగుతున్న కార్యక్రమాలను విపులంగా వివరించారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల నోట్ బుక్స్ పరిశీలించి వారితో మాట్లాడారు. మైగ్రేషన్ విధానంలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గుణ జిల్లా నుంచి వచ్చి ఇక్కడ చదువుతున్న విద్యార్థుల తో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తరగతి గదిలో ప్రత్యేకంగా అమర్చిన డిజిటల్ స్మార్ట్ బోర్డులను పరిశీలించారు.

జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జగదీశ్వరరావు, విశాఖ వ్యాలి ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభా కర్, తల్లిదండ్రుల కమిటీ ప్రతినిధి ఎన్. శ్రీలక్ష్మీ, పాల్గొన్నారు.

## కళా పీఠం ఆధ్వర్యంలో..

● కోట శ్రీనివాసరావు, బి సరోజా దేవి సంస్మరణ సభ





**గోపాలపట్నం, పెన్ పవర్, జులై 17 :** కళామతల్లి ముద్దుబిడ్డలు స్వర్గీయ కోట శ్రీనివాసరావు మరియు బి సరోజా దేవి గార్ల సంస్మరణ సభ ఈరోజు కళా పీఠం కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా కళాపీఠం అధ్యక్షులు గౌరపల్లి బంగార్రాజు, ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు వాళ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ తెలుగు చిత్రసీమలో ఎంతో ప్రతిబావంతమైన నటులు కోట శ్రీనివాసరావుని అందుకు తార్కాణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయనను తొమ్మిది నంది అవార్డులతో సత్కరించడమేనని కొనియాడారు. బి. సరోజాదేవి గురించి మాట్లాడుతూ పరిణితితో కూడిన నటనా కౌశల్యంతో భారతదేశంలోనే అత్యంత విజయవంతమైన కథానాయకిగా వెలుగొంది, భారత ప్రభుత్వంచే పద్మ శ్రీ మరియు పద్మ భూషణ్ అవార్డులు అందుకున్న నట శిరోమణి అని అన్నారు. గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ తన విలక్షణ నటనా పటిమతో దేశంలోనే పేరెన్నికగన్న నటుడుగా గుర్తించబడిన నటుడు కోట శ్రీనివాసరావని అన్నారు. ప్రధాన కార్యదర్శి కొంత నూకరాజేశ్వరరావు మాట్లాడుతూ ఒక్కరోజు వ్యవధి లోనే ఒక మహానటుడిని మరియు అత్యుత్తమ కథానాయకిని కోల్పోవడం తెలుగు చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గోరకాల రామదాసు, గౌరవ సలహాదారులు తాండ్రంగి రామారావు, మిద్ది అప్పారావు, మాజీ ఉపాధ్యక్షులు అండిబోయిన శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి నరసింహులు, సభ్యులు వై.రామణారావు, గోరింట్ల సింహాచలం, భాస్కర్ పాణిగ్రాహి,విశ్వేశ్వరరావు, అల్లు నారాయణరావు, ప్రకాశరావు, ఏ.ఎస్.ఆర్ కిషోర్ తదితరులు ప్రసంగించారు.

## జీకే వీధి తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ అన్నాజీ రావు




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల తహసీల్దారుగా హెచ్ అన్నాజీ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించే అన్నాజీ రావు ప్రమోషన్ పై గూడెం కొత్త వీధి మండలానికి తాసిల్దారుగా బదిలీపై వచ్చారు. మండలంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు స్ఫూర్తితో సమష్టిగా పని చేయాలి

● విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జులై 17 :** విజయనగరం జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భం గా జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గార్ని జిల్లా పోలీసు కార్యాలయంలో జూలై 17న మర్యాద పూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛాలను, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – సంవ త్సర కాలంలో జిల్లా పోలీసులు చాలా కష్టపడి, అంకిత భావంతో విధులను నిర్వహించి జిల్లా ప్రతిష్టను ఇనుమటింపజేసారన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమర్ధవంతంగా పని చేయడం వలన రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. ఇటీవల ఐవిఆర్ కాల్స్ తో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల పనితీరు గురించి సర్వే చేయగా మహిళలకు భద్రత కల్పించడంలోను, గంజాయి నియంత్రణలోను మన జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది అందించిన చక్కని పనితీరు కారణంగానే ఇది సాధ్యమైం దన్నారు. జిల్లాలో గంజాయిని సమర్ధవంతంగా నియంత్రించగలిగామని, మాదక ద్రవ్యాల నియంత్రణకు 'సంకల్పం' కార్యక్రమంను చేపట్టి, యువతను, ప్రజలను ఆలోచింపజేయ గలిగామన్నారు. మాదక ద్రవ్యాలు, రోడ్డు సేఫ్టీ, మహిళల భద్రత, సైబరు సేఫ్టీ పట్ల 'సంకల్ప రథం'తో క్షేత్రస్థాయిలోఅవగాహన కార్యక్రమాలు చేపట్టి, మంచి ఫలితాలు సాధించామన్నారు. పోక్సో కేసుల్లో నిందితులకు కేసు నమోదైన ఆరు మాసాల్లోనే శిక్షలుపడే విధంగా చర్యలు చేపట్టి, మహిళల భద్రతకు భరోసా కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోకూడా పని చేసి, జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింప జేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ (ఎఆర్) జి.నాగేశ్వర రావు, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యారెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ రాఘవులు, మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు,డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమా ర్, ఎఆర్ డిఎస్పీ వై.రవీంద్రా రెడ్డి, పలువురు సిఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జిల్లా ఎస్పీ గార్కి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ స్వామివారి నిత్య అన్నదానానికి లక్ష రూపాయలు విరాళం



**సింహాచలం, పెన్ పవర్, జులై 17 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం, సింహాచలం, విశాఖపట్నం సిరిపురం ప్రాంతంలోని సాయిశిఖరా ఎన్‌క్లేవ్, బాలాజీనగర్ నివాసితులు కోసూరు.ఎకేస శ్రీనివాస హరిగోపాల్ మరియు హిమబిందు శ్రీ స్వామివారి నిత్య అన్నప్రసాద నిధికి రూ.లక్ష రూపాయలు ఔదార్యంగా విరాళంగా అందజేశారు.

ఈ విరాళాన్ని వారు దేవస్థాన పి.ఆర్.ఓ కార్యాలయంలో చెల్లించి, అధికారిక రసీదు పొందారు. వీరిని పర్యవేక్షణాధికారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, పి.ఆర్.ఓ నాయుడు మరియు జూనియర్ సహాయకులు వరాహ నరసింహం దేవస్థానం తరఫున విరాళ బాండ్ అందజేశారు.

తరువాత స్వామివారి దర్శనం చేసుకుని, విశేష పుణ్యఫలాన్ని పొందారు. ఆలయ అధికారులు వీరిని శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానానికి విరాళాలగా ముందుకు వచ్చే భక్తులకు దేవస్థానం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలా భక్తుల సహకారంతో నిత్య అన్నప్రసాద సేవ మరింత విస్తృతంగా సాగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

## అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్





**సింహాచలం, పెన్ పవర్, జులై 17 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, గురువారం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థం సింహాచలం విచ్చేశారు. ఆయనతో పాటు ప్రత్యేక బృందం కూడా స్వామివారి సన్నిధికి విచ్చేసింది. ఇస్రో చైర్మన్‌ను ఆలయ అధికారులు ఘనంగా స్వాగతించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, ఆలయ పర్యవేక్షణాధికారి జి.వి.ఎస్.కె ప్రసాద్, పిఆర్ఓ నాయుడు నాదస్వర వేదమంత్రాలతో అతిథులను ఆహ్వానించి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు కప్పస్థంభం ఆలింగనం, బేడా మండప ప్రదక్షిణ చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. చివరగా దేవస్థానం తరఫున డాక్టర్ నారాయణన్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి పటము మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ సహాయకులు వరాహనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ రైతుల నుండి నాణ్యమైన పాలు

● సేకరించడంలో మంచి ఫలితాలు
● సాధించామన్నారు.
● విశాఖ డైయిరీ అమ్మకలలో అందరికి సహకారం ఉండాలి





**పద్మనాభం, పెన్ పవర్, జులై 17 :** విశాఖ డైయిరీ పాలు అమ్మకాలు శాఖన్నలో అందరూ సహకారం ఉండాలని విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ అన్నారు. పద్మ నాభ మండల సమీపంలో ఉన్న విజయనగరం ఎం సి సి సమీపంలో ఉన్న కళ్యాణమండపంలో ఎం సి సి పరిధిలో ఉన్న పద్మనాభం జామి గం ట్యాద డెంకాడ భోగాపురం మండలాలకు సంబంధించి పాల సంఘాల అధ్యక్షులతోనూ కార్యదర్శులతోనూ ప్రత్యక్ష సమావేశం గురు వారం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ రైతుల నుండి నాణ్యమైన పాలు సేకరించడంలో మంచి ఫలితాలు సాధించామన్నారు. అయితే ప్రస్తుతం పోటీ ప్రపంచంలో సేకరించిన పాలను మార్కెట్లో అమ్ముకోలేకపోతున్నామన్నారు దీనివల్ల పాలు పౌడర్ చేయడం దాన్ని నిలవచేయడం లక్ష లీటర్ల పాలను ప్రైవేటు వ్యాపారులకు అమ్ము కోవడంలో నష్టపోతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన పాలన మనమే అమ్ముకోవడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. పాల సేకరణ కేంద్ర పరిధిలో మన విశా ఖ డైరీ పాలను పాల పదార్థాలను అమ్మడానికి ఆ సంఘం అధ్యక్షులు కార్యదర్శులు సహకరిం చాలని కోరారు ఈ ప్రాంతంలో సుమారు 75 గ్రామాల్లో మన విశాఖ డైరీ ప్రోడక్ట్ లేకపోవడం తో ఇతర డైరీల ప్రోడక్టను వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. కోవిడ్ టైం లో కూడా మనం పాల సేకరణ చేసి అమ్మకాలు చేసామన్నారు మన రైతులతో పాటు మన సిబ్బంది కూడా కష్టపడే ద్వారని ఉందన్నారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుండి కారు చౌకగా పాలు దిగుబడి కావడంతో మన పాలను ఆ ప్రాంతం వారు కొనుగోలు చేయటం లేదని అన్నారు. ప్రస్తుతం అమ్మకానికి పాలతో పాటు డైరీ తయారు చసిన పాల పదార్థాలను కూడా అమ్మకానికి అందుబాటులో ఉంచి సకాలంలో కొనుగోలుదారులు ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఎందుకు మీ అందరూ సహకరించాలని కోరారు

## 66 వార్డులో శానిటేషన్ పనులు



**గాజువాక: పెన్ పవర్, జులై 17:** 66వ వార్డు లో కణితి రోడ్డు సింహగిరి కాలనీ కి వెళ్లే మార్గంలో కొద్దు గా పాటి వర్షానికే మెయిన్ డ్రైను జామ్ అయ్యే మొత్తం ప్రధాన కాలువ పూర్కు పోవడం వల్ల ప్రధాన రోడ్డు కి మొత్తం చెత్త నీళ్లు రావటంతో మున్సిపాలిటీ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది త్వరగా వచ్చి ఈ సమస్యను పరిష్కరించారు,, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు, అలాగే చుట్టుపక్కల ఉన్న ప్రతి ఒక్కరు కూడా వచ్చే సమస్యను పరిష్కరించారు.

## యువతిపై వేధింపులు నిందితునకు 1సం. సాధారణ జైలు,జరిమానా

● విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 17 :** విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2023సం.లో మహిళపై వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడుకి ఒక సంవత్సరం సాధారణ జైలు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు కమ్ 5 వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఎన్. పద్మావతి గారు తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు జూలై 17న తెలిపా రు. వివరాల్లోకి వెళ్ళితే.. తిరుపతి జిల్లాకు చెందిన నిందుతుడు ముప్పాల అశ్విన్రెడ్డి నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో చదువుతున్న సమయంలో అదే కళాశాలలో చదువుతున్న ఒక యువతితో పరియచం ఏర్పరుచుకొని వివిద సందర్భాల్లో ఆమె వద్ద నుండి రూ. 3లక్షల రూపాయలు తీసుకున్నట్లు, ఆమెను ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి, గొడవ పడినట్లు విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో తే. 30-03-2023 దిన ఫిర్యాదు చేసారు. భాదితరాలు ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి మహిళా పిఎస్ ఎస్ఐఐ పద్మావతి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి, నిందితునికి అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.కోర్టు విచారణలో నిందుతుడు ముప్పాల అశ్విన్రెడ్డి వేధింపులకు పాల్పడినట్లుగా రుజువు కావడంతో ఒక సంవత్సరం సాధారణ జైలు, వెయ్యి రూపాయ లు జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు కమ్ 5 వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఎన్. పద్మావతి గారు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని మహిళా పిఎస్ డిఎస్పీ తెలిపా రు .ఈ కేసులో పోలీసువారి తరుపున ఎపిపి ఎన్. శకుంతల వాదనలు వినిపించగా, కేసును అప్పటి ఎస్ఐ ఎన్. పద్మావతి దర్యాప్తు చేయ గా, కోర్టు కానిస్టేబులు జి. సూరపునా యుడు, సిఎంఎస్ మహిళా కానిస్టేబుల్ సి.హెచ్. సౌజ న్య సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపర్చా రని మహిళా పిఎస్ డిఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు.

## అప్పన్న స్వామిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్





**సింహాచలం, పెన్ పవర్, జూలై 17 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్, గురువారం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనార్థం సింహాచలం విచ్చేశారు. ఆయనతో పాటు ప్రత్యేక బృందం కూడా స్వామివారి సన్నిధికి విచ్చేసింది. ఇస్రో చైర్మన్‌ను ఆలయ అధికారులు ఘనంగా స్వాగతించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, ఆలయ పర్యవేక్షణాధికారి జి.వి.ఎస్.కె ప్రసాద్, పిఆర్ఓ నాయుడు నాదస్వర వేదమంత్రాలతో అతిథులను ఆహ్వానించి, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు కప్పస్థంభం ఆలింగనం, బేడా మండప ప్రదక్షిణ చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు. చివరగా దేవస్థానం తరపున డాక్టర్ నారాయణన్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి పటము మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో, జూనియర్ సహాయకులు వరాహనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైన సాంకేతిక పరికరాలను అందజేసిన జిల్లా ఎస్పీ





**అనకాపల్లి, పెన్ పవర్, జులై 17 :** ఐసిజెఎస్ 2.0 ప్రాజెక్ట్ అమలు కోసం పోలీస్ స్టేషన్లకు డెస్క్‌టాప్‌లు, వెబ్‌కెమెరాలు, ఎం.ఎఫ్.ప్రింటర్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందజేశారు. అనకాపల్లి జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో ఐసిజెఎస్ 2.0 ప్రాజెక్ట్ అమలు చేయడానికి అవసరమైన సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అందజేశారు. ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, టెక్నికల్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన 136 ఆల్ ఇన్ వన్ డెస్క్‌టాప్‌లు, 34 వెబ్ కెమెరాలు, 39 ఎం.ఎఫ్.ప్రింటర్లు జిల్లాలోని 34 పోలీస్ స్టేషన్లకు పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఇంటర్-ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ఐసిజెఎస్ 2.0 అనేది క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌లోని వివిధ భాగాలను (పోలీస్, కోర్టులు, జైళ్లు, ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్స్, ప్రాసిక్యూషన్) సమన్వయం చేసి, డేటా మరియు సమాచారాన్ని సులభంగా పంచుకునే విధంగా రూపొందించిన ఒక ప్రాజెక్టు అని తెలిపారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఈ సాంకేతిక పరికరాల ద్వారా కేసుల దర్యాప్తు వేగవంతం అవుతూ, విధుల నిర్వహణలో నాణ్యత మరింతగా పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, ఇన్స్పెక్టర్లు వెంకట నారాయణ, విజయ్ కుమార్, అశోక్ కుమార్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్ బైలబుల్ వారెంట్ల అమల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్లు






### సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 17 :** అనకాపల్లి జిల్లాలో రిపోర్ట్ అయిన గంజాయి కేసులు మరియు ఇతర తీవ్రమైన కేసుల్లో నాన్ బైలబుల్ వారెంట్లను సమర్థవంతంగా అమలు చేయడానికి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గనిర్దేశనలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, వివిధ రాష్ట్రాలు మరియు ఇతర జిల్లాల్లో ఉన్న వారెంట్లకు సంబంధించి నిందితులను గుర్తించి ఐటీ కోర్ శ్రీధర్ టెక్నికల్ సపోర్ట్ తో వారెంట్లను చట్టప్రకారం అమలు చేసామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించి, సిబ్బంది ఎదుర్కొన్న ఇబ్బందులు, ఇతర రాష్ట్ర పోలీసుల సహకారం తదితర అంశాలపై చర్చించారు. నాన్ బైలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేయడం వల్ల చట్టపరమైన చర్యలు వేగవంతం కావడం, నిందితులను కోర్టు ముందు హాజరు పరచడం ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అత్యంత వ్యయ ప్రయాసలతో ఇతర రాష్ట్రాలు ఉత్తర ప్రదేశ్, బీహార్, జార?ండ్, ఉమ్మడి రాష్ట్రంలో ఇతర జిల్లాలు వరంగల్, కడప, ఈస్ట్ గోదావరి, విజయనగరం, విశాఖపట్నం సిటీ తదితర ప్రాంతాలకు వెళ్లి నాన్ బైలబుల్ వారెంట్లను విజయవంతంగా అమలు చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలో న్యాయం సాధించడానికి పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారు. అందులో భాగంగా నాన్ బైలబుల్ వారెంట్లు అమలు చేయడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్, డిసీఆర్బి ఇన్స్పెక్టర్ ఎస్.లక్ష్మణమూర్తి, సిసిఎస్ ఎస్సై పి.రమేష్, ఎలమంచిలి ట్రాఫిక్ ఎస్సై బి.రామకృష్ణ, రాంబిల్లి ఎస్సై డి.నాగేంద్ర వారి బృందాలు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, జూలై 17:** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం సింహాచలం, ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు స్వర్ణ పుష్పార్చన అత్యంత వైభవంగా జరిగింది. స్వర్ణ పుష్పార్చనలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణ తులసీదళార్చన అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి, వేద మంత్రాలు నాథ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## టిడ్కో హౌసింగ్ అధికారులతో సమీక్షించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల





**పెందుర్తి, పెన్ పవర్, జూలై 17 :** టిడ్కో హౌసింగ్ సంబంధిత అధికారులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు సమీక్షించారు. పెందుర్తి నియోజకవర్గం, సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో టిడ్కో హౌసింగ్ కి సంబంధించిన వివరములపై అధికారులతో సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ పీడీ సత్యవేణి, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ హైమావతి ఏపీడిఓ చిరంజీవిరావు, ఏపీ టిడ్కో డీఈ రాజేష్, ఏఈ రవి, ఏఈ అనూష తదితరులు పాల్గొన్నారు.



## పసుపులేటి లక్ష్మి విమల దామనపల్లి పంచాయతీ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా బాధ్యతల స్వీకరణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని దామనపల్లి పంచాయతీ సచివాలయంలో పసుపులేటి లక్ష్మి విమల గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ రుత్తుల వెంకట శివలక్ష్మి సమక్షంలో ఆమె విధుల్లో చేరారు.ఇంతకు ముందు రింతాడ సచివాలయం-2లో సేవలందించిన లక్ష్మి విమల, బదిలీపై దామనపల్లికి వచ్చినట్లు వెల్లడించాయి. సచివాలయ అభివృద్ధిలో తన పాత్రను నిబద్ధతతో నిర్వహించేందుకు ఆమె సన్నద్ధంగా ఉన్నారు.

## బొంతువలస గ్రామంలో ఘనంగా గ్రౌండింగ్ మేళా



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ బొంతువలస గ్రామంలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు ఆధ్వర్యంలో సుమారు 13 ఇండ్లకు సంబంధించి గ్రౌండింగ్ మేళా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి బి బాబు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడి బాబు నాయక్ మాట్లాడుతూ పీఎం జన్ మన్ గృహాలకు ప్రభుత్వం 45 కోట్లు విడుదల చేసిందని లబ్ధిదారుల ఖాతాలోకి వారం రోజుల్లో జమ అవుతాయని తెలిపారు. గృహాలు మంజూరు అయిన లబ్ధిదారులందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని, పీఎం జన్ మన్ గృహాలకు తగినంత నిధులు ఉన్నందువలన గృహ నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు కూడా వేగవంతంగా గృహాలు కట్టుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. కృష్ణారావు, వైస్ ఎంపీపీ సిహెచ్.ఆనందరావు,వర్క్ ఇన్స్పెక్టర్ పి.చిట్టి పడాల్, గ్రామ పెద్దలు కే బాలయ్య, ఎం. బాబురావు, ఎం. సూర్యనారాయణ, పి. సన్యాసిరావు, పి.జగన్, జి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ అమృత ధారపథకం

- ఎర్నాపల్లి గ్రామానికి త్రాగునీటి సరఫరా.
- సత్యసాయి బాబా సేవా సంస్థల సాయం



**చింతపల్లి పెన్ పవర్ జూలై 17** ఎర్రబోమ్మల పంచాయతీ ఎర్నాపల్లి గ్రామస్తులకు తాగునీటి కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న శుభవార్త. గిరిజన గ్రామానికి ప్రేమ, సేవా మార్గదర్శకుడు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో త్రాగునీటి సరఫరా ప్రారంభమైంది. కొండపై ఉన్న ఊట నీటిని వినియోగించి 'ప్రేమ అమృత ధార' పథకం ద్వారా గ్రామానికి నీరు అందించడంలో శ్రీసత్యసాయి సేవా సంస్థలు, అల్లూరి జిల్లా పాడేరు శాఖ కీలకపాత్ర పోషించాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన సరఫరా వ్యవస్థను చూసి గ్రామస్తుల ఆనందానికి అవధులే లేకుండా పోయింది.ఎన్నో సంవత్సరాల కష్టాలకు విరామం దొరికిన సందర్భమై గ్రామస్థులు సేవా సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం అమలు వల్ల ఎర్నాపల్లిలో తాగునీటి కోసం ఇళ్ల నుంచి కిలోమీటర్ల దూరం నడిచే దుస్థితి నుండి విముక్తి లభించనుంది. గ్రామస్తుల ఆశీర్వాదాల మధ్య శ్రీసత్యసాయి బాబా సేవా సంస్థలు మరోసారి తమ విశిష్టతను నిరూపించుకున్నాయి.

# సర్పంచ్ ఆధ్వర్యంలో డస్ట్ బిన్లు పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి పంచాయతీలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, పంచాయతీ సెక్రెటరీ బాలకృష్ణ గ్రామస్తులకు డస్ట్ బిన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి పొడి చెత్త తడి చెత్త వేరు చేసి డస్ట్ బీన్లలో వేసి క్లాప్ మిత్రులకు అందించాలని తెలిపారు. వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అరికట్ల అంజి, కృప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టు సిహెచ్సి ని పరిశీలించిన జిల్లా వైద్యశాఖ అధికారి

- రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసిన అధికారి.
- విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 17.**మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య శాఖ అధికారి టి విశ్వేశ్వర నాయుడు గురువారం సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలకు ఆరా తీశారు. వైద్య సిబ్బంది ఆసుపత్రిలో వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డులను తనిఖీలు చేశారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి కేసులపై వైద్య సిబ్బందిని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఆసుపత్రి తో పాటు గ్రామాల్లో వైద్య సేవలు అందించుటకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నివేదికలు తయారుచేసి జిల్లా అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యం పై కూడా వైద్య సిబ్బంది దృష్టి సారించి గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని గీతాంజలి, లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి శ్యాం ప్రసాద్, ఎమ్ ఎల్ హెచ్ వి. జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా





- ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకై ప్రత్యేకంగా సబ్ కంట్రోల్ ఏర్పాటు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూలై 17.** :విజయనగరం ఆర్టీసి కాంప్లెక్స్ సమీపంలో
విజయనగరం జిల్లా ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ రెగ్యులేషను చేపట్టేందుకు, వాహనాల రాకపో కలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జూలై 17న ప్రారంభించారు.

ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ – ఇటీవల కాలంలో ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంతంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందన్నారు. స్కూల్స్, కాలేజీలు, ఆసుపత్రులు, సినిమా హాల్స్ ఆర్టీసి కాంప్లెక్స్ పరిసరాల్లోనే ఉండడం వలన ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ రద్దీ తరుచుగా ఏర్పడుతుందన్నారు. రద్దీ సమయా ల్లో ట్రాఫిక్ రెగ్యులేషను చేపట్టడం కష్టంగా ఉంటుందని, దీనిని అధిగమించడానికి ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. ఇందులో భాగంగా ఆర్టీసి కాంప్లెక్సు సమీపంలో ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ను ఏర్పాటు చేసి, ప్రారంభించామన్నారు. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వర్తించే సిబ్బంది తీవ్రమైన వేసవి, వర్షా కాలంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడా నికి ఇబ్బంది లేకుండా సబ్ కంట్రోల్ ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అదే విధంగా చిన్న చిన్న దొంగతనాలు, ఈవ్ టీజింగు వంటివి నియంత్రించ వచ్చునన్నారు. ఈ సబ్ కంట్రోల్ రూంలో పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టంను ఏర్పాటు చేసామని, లౌడు స్పీకర్లును ఆర్టీసి కాంప్లెక్సు ఇన్ గేటు, ఔటు గేటు మరియు పరిసర ప్రాం తాల్లో ఏర్పాటు చేసామన్నారు. ఈ సబ్ కంట్రోల్ నుండే వాహనాలకు పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా సూచనలు చేయవచ్చు నన్నారు. ఈ సబ్ కంట్రోల్లో ఒక ఎస్ఐ, ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెచ్సీలు, ముగ్గురు కానిస్టేబుళ్ళు ఉంటారని, వీరు ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా విధులు నిర్వహిస్తారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆర్టీసి కాంప్లెక్స్ ప్రాంతంలో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయు డు, టూ టౌన్ సిఐ టీ.శ్రీనివాసరావు, రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ట్రాఫిక్ ఎస్ఐలు భాస్క రరావు, శంబంగి రవి, నూకరాజు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని





- నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అడుగులు
- పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలి.
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి ,జులై 17 :** నిమ్న వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా అధికారులు అడుగులు వేయాలని, ఎస్సీ అట్రాసిటీ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ షెడ్యూల్డు కులాల సాంఘిక, ఆర్థిక, అభివృద్ధిలో విశేష కృషి చేస్తోందని చెప్పారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ వర్గాల్లో అక్షరాస్యత, వివిధ పథకాల అమలు, ఆరోగ్యం, పోషణ, భూ పంపిణీ, నవోదయం తదితర అంశాలను కలెక్టర్ విజయ క్రిష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా శాఖల పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాల ప్రగతిని వివరించారు. ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసులు, వాటిలో పురోగతిని, గ్రామాల్లో సైతం సీసీ కెమెరాల ద్వారా నిఘా వంటి విషయాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా వారికి అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామి పథకం ద్వారా ఎస్.సి/ ఎస్.టి లకు పని చేయగలిగిన వారందరికి జాబ్ కార్డులు ఇచ్చి పనిదినాలు కల్పించాలని అన్నారు. పరిశ్రమల శాఖ ద్వారా వీరికి పరిశ్రమలు స్థాపించుకొనేందు కు శాఖ పరంగా సహకారం అందించాల్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిం చాలని అన్నారు. వారికి విద్యతో పాటు వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నా రు. అట్రాసిటీకి సంబంధించి ఎస్సీల నుంచి ఫిర్యాదు అందిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టుకు చర్యలు తీసుకోవాలన్నారు. మూడు నెలలకోసారి తప్పనిసరిగా డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. చట్ట ప్రకారం పరిహారం, ఉపాధి కల్పన తదితరాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి/ ఎస్.టి ప్రజలకు అన్ని విదాలా సహకరిస్తున్నామని తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాల మంజూరు చేయించగలుగుతు న్నామని తెలిపారు. అధికారులు ప్రజలకు నమ్మకం కలిగే విధంగా పనిచేయాలని అన్నారు. ప్రజలకు విసుగు కలగకుండా సానుకూలంగా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారికి సేవలందించాలన్నారు.

ఈ సమావేశంలో జాతీయ ఎస్.సి కమిషన్ డైరక్టర్ సునిల్ కుమార్ బాబు, ఇంచార్జ్ డిఆర్వో సుబ్బలక్ష్మి, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, షెడ్యూల్డు కులాల సంక్షేమ ఉప సంచాలకులు బి. రామానందం, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ టీ.రామకృష్ణకు ఘనంగా వీడ్కోలు





- జీకే వీధి మండల తహసిల్దార్‌గా హెచ్.అన్నాజీ రావు బాధ్యతలు స్వీకరణ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూలై 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండల తహసిల్దార్‌గా బదిలీపై వచ్చిన హెచ్.అన్నాజీ రావు కు తహసిల్దార్ కార్యాలయంలో ఘనస్వాగతం లభించింది. ఆయనను డిప్యూటీ తహసిల్దార్ సీతారాం, రీ సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ దుమ్మంతి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు పూల మొక్కలతో ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా జీకే వీధి మండల తహసిల్దార్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లనున్న తహసిల్దార్ టీ.రామకృష్ణకు వేదికపై ఘనంగా సన్మానం చేశారు. ఆయనకు డిప్యూటీ తహసిల్దార్ సీతారాం, రీ సర్వే డిటి దుమంతి సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు దుస్సాలువుతో సన్మానం చేశారు. ఆయన సేవలను కొనియాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.



# ఘనంగా కీర్తిశేషులు పూసపాటి ఆనందగజపతిరాజు జయంతి

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఈవో వేంద్ర త్రినాధరావు





**సింహాచలం, పెన్ పవర్, జూలై 17 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో గురువారం, శ్రీ స్వామివారి దేవస్థాన ఛైర్మన్ కీర్తిశేషులు పూసపాటి ఆనందగజపతిరాజు జయంతి సందర్భంగా, సింహాచలం దేవస్థాన పరిపాలన భవనంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు పాల్గొన్నారు. ఆయన సమక్షంలో దేవస్థానం ఉద్యోగులు కీర్తిశేషులైన పూసపాటి ఆనందగజపతిరాజు జయంతిని పురస్కరించుకుని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, పూజారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. పూజారులు వేదమంత్రోచ్ఛారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, మహాత్మునికి నివాళులు అర్పించారు. పూసపాటి ఆనందగజపతిరాజు స్వామివారి ఆలయ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మహనీయులని ఈవో తెలిపారు. ఆయన చేసిన సేవలు స్మరణీయంగా నిలుస్తాయని గుర్తు చేశారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు





- కిలగడ పిహెచ్సి ఎల్ టి పై సోకజ్ నోటీస్ జారి.
- రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలి.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి విశ్వేశ్వర నాయుడు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 17.** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, కిలగాడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి విశ్వేశ్వర నాయుడు అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారి అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సిలో అందుబాటులో ఉన్న మందులను, రికార్డులను పరిశీలించారు. ల్యాబ్ ను పరిశీలించి అందుబాటులో ఉన్న రోగ నిర్ధారణ పరీక్షలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. పి.హెచ్.సి పరిధిలో నమోదైన మలేరియా కేసుల గూర్చి ల్యాబ్ టెక్నీషియన్ ను అడుగగా సరైన సమాధానం తెలుపనందున షోకాజ్ నోటిసు జారిచేస్తూ తదుపరి చర్యలకై ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. ఎపిడమిక్ సీజన్ మొదలైనందున ప్రతి గ్రామంలో ఇంటింటి సందర్శనలు జరిపి జ్వర లక్షణాలతో ఉన్న రోగులను గుర్తించి సకాలంలో వైద్యసేవలు అందించాలని, మలేరియా నిర్ధారణ కేసులను వైద్య సిబ్బంది పర్యవేక్షణలో రాడికల్ ట్రీట్మెంట్ అందించాలని అన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఆయన వైద్య సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం లబ్బారు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం గల లంగ్బపోదోర్ ఆశ కార్యకర్త నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నందున శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యాక్రమంలో ముంచంగిపుట్టు సి.హెచ్.సి సుపరిండెంట్ డా.కే గీతాంజలి, డా జే శేఖర్, పి.హెచ్.సి వైద్యాధికారి డా. శ్యాం ప్రసాద్, జిల్లా డిప్యూటి డెమో బి లక్ష్మణ్, ఆరోగ్య విస్తరణ అధికారి జి. సింహాద్రి, జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు ఏం సంజీవ్ పాత్రుడు తొ పాటూ పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

# రింతాడ పంచాయతీలో ఇంటింటికీ చెత్త బకెట్ల పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూలై 17:** స్వచ్ఛ సంకల్ప కార్యక్రమంలో భాగంగా గురువారం రింతాడ గ్రామ పంచాయతీలో ఇంటింటికీ చెత్త బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ప్రముఖ గ్రామాలైన రింతాడ, రింతాడ కాలనీ, మాలీవీధి, నూతిబంధ, ఇంద్రనగర్, కొత్తూరు తదితర ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, సంబంధిత వార్డు సభ్యులు, కూటమి నేతల సమక్షంలో బకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో పరిశుభ్రతను కాపాడుకోవడం అత్యంత అవసరం అని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ ప్రజలకు పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది శాంతిప్రియా (మహిళా పోలీస్), బేబీజోష్ణ (ఆర్టికల్చర్ అసిస్టెంట్), వార్డు సభ్యులు గెమ్మెల పాల్సు, కిలో ధనలక్ష్మి, రింతాడ సెగ్మెంట్%–%2 పెసా గ్రామ కమిటీ కార్యదర్శి గెమ్మెల మల్లేష్, టీడీపీ నేత మొట్టడం శర్బన్న దొర, వైసీపీ నేత బొబ్బిలి లక్ష్మణ్, జనసేన నాయకుడు అనిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం-బనకచర్లపై చంద్రబాబు డ్రామాలు

- ఢిల్లీ సమావేశంలో చంద్రబాబుది ఒక మాట - మంత్రిది మరోమాట
- చర్చించలేదన్న చంద్రబాబు - రూట్మ్యాప్ కోసం కమిటీ అన్న మంత్రి రామానాయుడు
- ఇరిగేషన్ ప్రాజెక్ట్లపై పదేపదే ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం
- తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు
- ఒక వైపు పోలవరం ఎత్తు తగ్గించారు
- మరోవైపు బనకచర్లకు నీటిని ఎలా మళ్ళిస్తామని ఎలా చెబుతారు.?
- చిత్తశుద్ధిలేని మాటలెందుకు బాబూ..
- ఎన్డీఎలో కీలక భాగస్వామిగా ఉండి అనుమతులు తేలేరా.?
- రాష్ట్ర ప్రయోజనాలపై చంద్రబాబు గొంతు మూగబోయిందా.?
- నిలదీసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 17.** పోలవరం–బనకచర్లపై ఢిల్లీ సాక్షిగా చంద్రబాబు డ్రామాలు బట్టబయలయ్యాయని మాజీ మంత్రి, వైయస్ఆర్సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ అంశంపై ఢిల్లీలో కేంద్రమంత్రి సమక్షంలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు పాల్గొన్న భేటీ గురించి చంద్రబాబు ఒకలా, రాష్ట్ర మంత్రి రామానాయుడు మరోలా మాట్లాడటం చూస్తేనే చంద్రబాబు మోసం తెలిసిపోతోందని మండిపడ్డారు. అసలు బనకచర్ల గురించి చర్చే రాలేదని ఈనాడు పత్రికలో వచ్చిన కథనానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

### ఇంకా ఆయనేమన్నారంటే..

పోలవరం–బనకచర్ల ప్రాజెక్ట్పై చంద్రబాబు నిజాలు చెప్పడం లేదు. ఢిల్లీలో జరిగిన భేటీలో ఏదో ఒక కీలక నిర్ణయం తీసుకోబోతున్నారంటూ చంద్రబాబుకు భజన చేసే ఎల్లో మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. ఈ సమావేశంలో ఏకైక ఎజెండాగా పోలవరం–బనకచర్లపై చర్చ అంటూ పతాక శీర్షికలతో కథనాలు రాశాయి. ఉభయ రాష్ట్రాల సీఎంలు కూర్చుని చర్చించి బనకచర్లపై ఒక అభిప్రాయానికి వస్తారంటూ రాశారు. కానీ సమావేశం అనంతరం ఈ భేటీలో పోలవరం–బనకచర్ల గురించి అసలు చర్చే జరగలేదంటూ వార్తలు బయటకు వచ్చాయి. దీనిపై ఎటువంటి చర్చ జరగలేదని, సీఎంల సమావేశంలో బనకచర్ల ప్రతిపాదనే రాలేదంటూ తెలంగాణ ఈనాడు ఎడిషన్లో రాశారు. తెలంగాణా ఇరిగేషన్ శాఖ మంత్రి మాట్లాడుతూ పోలవరం–బనకచర్ల అనుసంధానంపై కేంద్ర జల సంఘం, పోలవరం అథారిటీ, గోదావరి బోర్డ్ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో ఈ సమావేశంలో చర్చించాల్సిన అవసరం లేదని కూడా అభిప్రాయపడినట్లు తెలిపారు. ఉభయ రాష్ట్రాలూ నాకు సమానమే, పోలవరం–బనకచర్ల పై చర్చించకపోయినా నాకు అభ్యంతరం లేదని చంద్రబాబు తేల్చేశారు. అయితే ఏపీ జలవనరులశాఖ మంత్రి రామానాయుడు మాత్రం సమావేశం తరువాత బయటకు వచ్చి బనకచర్లపై అధ్యయనంపై తదుపరి రోడ్ మ్యాప్ ఖరారు చేస్తాం, ఇందుకోసం ఒక కమిటీ వేశామంటూ ప్రకటించారు. ఢిల్లీ స్థాయిలో జరిగిన సమావేశంపై ఇలా అబద్దాలను ఎలా చెప్పగలుగుతున్నారు.? జరగని అంశాలపై మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్నారు.

### రెండు రాష్ట్రాల సీఎంల భేటీల వల్ల సాధించింది ఏమిటీ?

చంద్రబాబు, రేవంత్రెడ్డి కలుసుకున్నప్పుడల్లా జరిగే సమావేశాల్లో ఎటువంటి ప్రగతి ఉండదు. గత ఏడాది జూన్ 7వ తేదీన ఇలాగే ప్రగతి భవన్లో విభజన సమస్యల పరిష్కారంపై చర్చ అంటూ చంద్రబాబు, రేవంత్రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశం అనంతరం విభజన సమస్యల పరిష్కారం కోసం ఒక కమిటీ వేస్తున్నామని తెలిపారు. ఇలా ప్రకటించి ఏడాది గడిచింది. ఇప్పటి వరకు ఏ సమస్యలు పరిష్కారం చేశారో చెప్పగలరా.? ఆర్భాటం తప్ప ఈ భేటీలతో జరిగింది శూన్యం.

### బనకచర్లకు వైయస్ఆర్సీపీ వ్యతిరేకం కాదు

పోలవరం–బనకచర్ల ప్రాజెక్ట్కు మేం వ్యతిరేకం కాదు. ఈ ఆలోచన చేసింది కూడా వైయస్ జగన్. గోదావరి నీటిని తీసుకువెళ్ళి, కృష్ణాజలాలకు అనుసంధానం చేసి రాయలసీమను సస్యశ్యామలం చేయాలని వైయస్ జగన్ భావించారు. ఇప్పుడు దీనిపై చంద్రబాబు కార్యాచరణ చూస్తే ఆయనకు ఈ ప్రాజెక్ట్ను పూర్తి చేయాలనే ఆలోచన ఏ కోశానా కనిపించడం లేదు. హంద్రీనీవా నీటిని విడుదల చేస్తూ చంద్రబాబు మాట్లాడుతూ రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యత తనదేనని, నన్ను నమ్మాలని కోరారు. పద్నాలుగేళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు రాయలసీమలో ఒక్క ప్రాజెక్ట్ అయినా తెచ్చారా.? వైయస్ రాజశేఖర్రెడ్డి గారి హయాంలో వచ్చిన ప్రాజెక్ట్ లు తప్ప కొత్తగా ఏదైనా ప్రాజెక్ట్కు చంద్రబాబు శ్రీకారం చుట్టారా?

### 42 మీటర్ల ఎత్తు లేకుండా బనకచర్లకు నీరు ఎలా మళ్ళిస్తారు.?

పోలవరం నుంచి బనకచర్లకు నీటిని తీసుకు వెళ్ళాలంటే 42 మీటర్ల లెవల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం. కానీ నేడు పోలవరం ప్రాజెక్ట్ను 41.15 మీటర్లకే పరిమితం చేశారు. మొత్తం 42 మీటర్ల వరకు నీటిని నింపాలంటే దాదాపు రూ.30వేల కోట్లు కేంద్రం నుంచి పునరావాసం కోసం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ రాష్ట్రం 41.15 మీటర్లకే కేంద్రం ముందు అంగీకరించడం వల్ల ఈ స్థాయికి మించి ప్రాజెక్ట్లో నీటిని నింపేందుకు అవకాశమే లేదు. అలాంటప్పుడు బనకచర్లకు నీటిని ఎలా తీసుకు వెళ్ళగలరో చంద్రబాబు చెప్పాలి. కూటమి ప్రభుత్వ రాగానే పోలవరంను 2027 నాటికి పూర్తి చేస్తానని చంద్రబాబు ప్రకటించారు. నేడు పోలవరం ప్రాజెక్ట్ ను ఆ గడువులోగా పూర్తి స్థాయిలో పనులు జరగడం లేదని ఎల్లో మీడియాలోనే కథనాలు రాస్తున్నారు. ప్రాజెక్ట్కు కీలకమైన డయాఫ్రంవాల్ గత తెలుగుదేశం ప్రభుత్వ అసమర్థత, నాణ్యతా లోపం, ప్రణాళికా లోపం వల్ల కొట్టుకుపోయాయి. డయాఫ్రం వాల్ 1.6 మీటర్ల వెడల్పుతో వేయాలని నిపుణుల కమిటీ చెబితే చంద్రబాబు, కాంట్రాక్టర్లు లాలూచీపడి 0.9 వెడల్పుతో వేస్తున్నారు. దీనిని నిపుణుల కమిటీ అభ్యంతర పెట్టింది. పోలవరం విషయంలో చంద్రబాబు అనేక తప్పులు చేయడం వల్లే ప్రాజెక్ట్ సరైన సమయంలో పూర్తి కాలేదు. 2027 నాటికి కూడా పూర్తి చేయలేకపోతున్నారు.

### మొబిలైజేషన్ అడ్వాన్స్లపైనే చంద్రబాబుకు ఆసక్తి

ఇరిగేషన్ ప్రాజెక్ట్లకు సంబంధించి మొబిలైజేషన్ అడ్వాన్స్ల పైనే చంద్రబాబుకు ఆసక్తి. అందుకే బనకచర్ల అంటూ హడావుడి చేస్తున్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కోసం అనుమతులు కావాలని దాదాపు రూ.70 వేల కోట్ల అంచనా వ్యయంతో కేంద్రానికి చంద్రబాబు పంపిన ప్రతిపాదనలు ఎందుకు తిరిగి వచ్చాయి.? దాదాపు పది చోట్ల లిఫ్ట్లు పెట్టి నీటిని మళ్ళించే ఒక మేజర్ ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్రం ఎందుకు వెనక్కి తిప్పి కొట్టింది.? సీడబ్ల్యుసీ అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది.? పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కూడా కేంద్రానికి రాసిన లేఖలో 41.15 లెవల్లో బనకచర్లకు నీటిని మళ్ళించడం కష్టం కాబట్టి, దీనికి అనుమతులు ఇవ్వడం అనవసరం అని స్పష్టం చేశారు. అయినా కూడా ఈ ప్రతిపాదనలను సిగ్గులేకుండా కేంద్రానికి ఎలా పంపారు.? బనకచర్ల మొబిలైజేషన్ అడ్వాన్స్లపై కక్కుర్తి తోనే దీనిపై హడావుడి చేస్తున్నారు. ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉండి ఎందుకు అనుమతులు తెచ్చుకోలేక పోతున్నారు.? రాష్ట్ర ప్రయోజనాలపై చంద్రబాబు గళం ఎందుకు మూగబోతోంది.?గోదావరి నుంచి మిగులు జలాలు తీసుకోవడంలో ఎవరికైనా అభ్యంతరం ఎందుకు ఉంటుంది.? దీనికి ఇద్దరు ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రి కూర్చుని చర్చించుకోవాల్సిన అవసరం ఉందా.? ఇదంతా చంద్రబాబు, ఆయన శిష్యుడు చేస్తున్న డ్రామా కాదా.? ఇందుకోసం ఏర్పాటు చేసిన సమావేశంలో అసలు బనకచర్ల గురించే మాట్లాడుకోలేదంటే ఈ డ్రామ ఎలా ఆడుతున్నారో అర్థం చేసుకోవాలి.

### కొందరు పోలీసులు చంద్రబాబుకు తొత్తులుగా పనిచేస్తున్నారు

పోలీస్ యంత్రాంగం లోని ముఖ్యమైన వ్యక్తులు తప్పుడు విధానాలను అనుసరిస్తున్నారు. చంద్రబాబు ఏం చెబితే అది చేస్తున్నారు. చట్టాలను పట్టించుకోకుండా, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. వారందరినీ మేం గుర్తుంచుకుంటాం. సత్తెనపల్లిలో సింగయ్య మృతిపై వైయస్ జగన్ పైనా, మాజీ మంత్రులపై కేసు ఎలా పెడతారు.? సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు పెట్టడాన్ని పోలీస్ అధికారుల సంఘం ఎందుకు ఖండించలేదు? దీనిపై పోలీస్ అధికారుల సంఘాలు సమర్థిస్తాయా? సంబంధం లేని ఘటనల్లో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై తప్పుడు కేసులు ఎలా పెట్టారు? ఇవ్వన్నీ తప్పులని పోలీస్ అధికారుల సంఘాలకు అనిపించడ లేదా? ముందు వీటికి సమాధానం చెప్పి, ఆ తరువాత వారి అభ్యంతరాలను వెలిబుచ్చాలి. ఐపీఎస్ అధికారిగా ఉండి వైయస్ జగన్ మీటింగ్కు వెడితే రౌడీషీట్ పెడతాను అని అనవచ్చా? ఖాకీ దుస్తులు వేసుకుని, ఉద్యోగాలు చేస్తూ, చట్టాలంటేనే లెక్కలేనట్లుగా వ్యవహరిస్తారా? అలాంటి వారి గురించి మాట్లాడితే పోలీస్ అధికారుల సంఘానికి బాధ అనిపిస్తోందా.? పోలీసులు కొందరు విచ్చలవిడిగా తెలుగుదేశంకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. ఏడేళ్ళ లోపు శిక్షపడే కేసుల్లో 41 నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్ట్ చేసి, కోర్ట్కు హాజరుపరుస్తున్నారు. చివరికి డీజీపీ సైతం దీనిపై మా వాదన వినేందుకు కనీసం సమయం కూడా ఇవ్వరు.

# డ్రాగన్ ఫ్రూట్ స్తంభాలు లేని సాగు ఆపరేషన్ పరివర్తన'కు తూట్లు.

- రూ. 27.56 లక్షల ప్రజా ధనం వ్యర్థమేనా
- ప్రైవేట్ ఖాతాల్లోకి రూ. 12.95 లక్షల నిధుల జమలబ్ధిదారుల్లోఆవేదన.





**చింతపల్లి, పెన్ పవర్ జూలై 17 :-** చింతపల్లి మండలం బలపం పంచాయితీ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల పునరావాస లక్ష్యంతో పోలీస్ శాఖ ప్రయోగాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ పరివర్తన' కార్యక్రమం లోపాలతోనే కుంగిపోతోంది. పంచాయతీలో డ్రాగన్ ఫ్రూట్ సాగు కోసం పంపిణీ చేసిన మొక్కలు సాగు సాధ్యపడేలా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. మొక్కల పెంపకానికి అవసరమైన స్తంభాలు (పిల్లర్లు) కల్పించకపోవడం ఈ యోజన భవిష్యత్తుపై ముసురు కమ్మేలా చేస్తోంది. బలపం, ఎకవలసపల్లి, కప్పగొంది, తడ్డాపల్లి గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంద్వారా ఒక్కొక్కరికి రూ.1,06,000 చొప్పున మొక్కలు పంపిణీ చేశారు. మొత్తం రూ.27,56,000 ప్రభుత్వ ఖజానా నుంచి వెచ్చించగా, 2023%–%24 వ్యవసాయ సంవత్సరానికి సంబంధించిన రూ.12,95,614 నిధులు ప్రైవేటు ఖాతాల్లోకి జమ చేసినట్టు సమాచారం. అయితే, డ్రాగన్ ఫ్రూట్ సాగు కోసం అత్యవసరమైన స్తంభాలు లేకపోవడంతో మొక్కలు నేలకూలే ప్రమాదం ఉందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్తంభాల్లేని డ్రాగన్ ఫ్రూట్ సాగు అసాధ్యం అంటూ వారు స్పష్టంగా చెబుతున్నారు. మూడు సంవత్సరాల పాటు పెట్టుబడి మద్దతు అందించినా, సాంకేతిక లోపాలు ప్రాజెక్టును పూర్తిగా కుంగదీసినట్లు ఆరోపిస్తున్నారు. పోలీసు శాఖ కలలుగన్న యువత అభివృద్ధి లక్ష్యం నిర్వీర్యమవుతోందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని గ్రామస్థులు మండిపడుతున్నారు. పోలీసుల కలలకు అధికారులు తూట్లు పొడిచారు. అన్న వ్యాఖ్యలు బలపం ప్రాంతంలో వినిపించడమే కాకుండా, అధికార వ్యవస్థపై ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోంది. ప్రజాధనంతో రూపొందించిన ప్రాజెక్టు ఇలా అర్ధాంతరంగా నిలిచిపోవడం దురదృష్టకరం. ఈ అవ్యవస్థపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నదే చర్చనీయాంశంగా మారింది.

# కళ్యాణదుర్గం కేంద్రంగా లిక్కర్ మాఫియా

**తాడేపల్లి: పెన్ పవర్, జూలై 17.** రాష్ట్రంలో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం మద్యం మాఫియాకు అడ్డగా మారిందని మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కనుసన్నల్లోనే ఈ మద్యం ముఠా పెద్ద ఎత్తున దందా నిర్వహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అన్ని మద్యం దుకాణాలను ఎమ్మెల్యే హస్తగతం చేసుకుని అధిక రేట్లతో విక్రయించడంతో పాటు అనుబంధంగా బెల్ట్షాప్లను ఏర్పాటు చేసి విచ్చల విడిగా మద్యం అమ్మకాలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు.

### ఇంకా ఆయనేమన్నారంటే...

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో దాదాపు 10 వైన్ షాపులంటే ఒకటి రీటెండరింగ్ కి వచ్చింది. 9 షాపులుంటే వాటిలో 8 వైన్ షాపులు కళ్యాణి వైన్స్ పేరుతో నడుస్తున్నాయి. పారదర్శకంగా టెండర్ ద్వారా కేటాయించినప్పుడు అన్నీ ఒక్కరికే ఎలా వస్తాయి? వైన్ షాపులను కబ్జా చేసి అన్నింటికి కళ్యాణి వైన్స్ అని పేరు పెడుతుంటే ఎక్సైజ్ శాఖ మంత్రి, ఆ శాఖ అధికారులు ఏం చేస్తున్నట్టు.? దినేశ్ అనే వ్యక్తి హొటల్ నడుపుకునేవాడు. ఆయనకు ప్రభుత్వం నిర్వహించిన లాటరీలో కళ్యాణదుర్గంలో వైన్ షాపు తగిలింది. దాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మనుషులు బెదిరించి లాగేసుకున్నారు. దీంతో దినేశ్ సహా ఆయన బంధువులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసనకి దిగిన వీడియోలు అప్పట్లో రాష్ట్ర వ్యాప్తంగా వైరల్ అయ్యాయి. దీంతో దినేశ్ కి హొటల్ కూడా లేకుండా చేసి ఎమ్మెల్యే ఆయన్ను రోడ్డున పడేశాడు. దినేశ్ తరపున వైన్ షాపు కోసం గట్టిగా పోరాడిన ప్రజా సంఘాల్లో పనిచేసే ఆయన స్నేహితుడు కూడా తర్వాత కాలంలో ఎమ్మెల్యే లాంటి వ్యక్తి దేశం లోనే లేడంటూ ఆయన్ను పొగుడుతూ వీడియో రిలీజ్ చేశాడు. ఇదంతా ఎమ్మెల్యే ఆదేశాలతో ఆయన అనుచరులు చేస్తున్న బెదిరింపులకు ఉదాహరణలు. ఒక పక్క సీఎం చంద్రబాబు బెల్ట్ షాపు పెడితే బెల్టు తీస్తానని హెచ్చరిస్తుంటే రాష్ట్ర వ్యాప్తంగా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా కొత్తవి వెలుస్తున్నా పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఒక్క కళ్యాణదుర్గం నియోజకవర్గం లోనే దాదాపు 300 లకు పైనే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి.

### వేలంలో ఒక్కో బెల్ట్ షాపు రూ. 12 లక్షలు

ఒక్కో బెల్ట్ షాప్కి వేలం వేసి రూ. 4 లక్షల నుంచి రూ. 12 లక్షలకు కేటాయిస్తున్నారు. ఇంకా డిమాండ్ ఎక్కువైతే ఆ గ్రామంలో రెండో బెల్ట్ షాపు ఇచ్చేస్తున్నారు. ఒక్కో బాటిల్ మీద అదనంగా రూ.10 ల నుంచి 20లు వసూలు చేస్తున్నారు. నెలకి కోట్లలో సంపాదిస్తున్నారు. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తున్నట్టు.? వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో బెల్ట్ షాపులు లేకుండా చూసుకుంటే కూటమి పాలనలో మద్యం ఏరులై పారుతోంది. గోవా నుంచి మద్యం తయారు చేసి తీసుకొచ్చి ఇక్కడ లేబుల్ వేసుకుని అమ్ముకుంటున్నారు. అక్రమ మద్యం తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు. యువత రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. ఎమ్మెల్యే అరాచకాల మీద ప్రశ్నిస్తే మా ఇంటి మీదకు దాడులకు ఉసిగొల్పుతున్నాడు. బెదిరించి భయాందోళనలకు గురిచేసి ప్రశ్నించే గొంతు నొక్కాలని చూస్తున్నాడు. అయినా వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదు. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో అని మేం ప్రజల్లోకి వెళ్తుంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయొద్దని మా ఎమ్మెల్యే ప్రజల్ని వేడుకుంటున్నాడు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే మీ డబ్బులు దోచుకుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడు.